


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు 8


## 407 పోలింగ్ కేంద్రాలలో

# అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి కర్ణన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజవర్గ ఉప ఎన్నిక కు సంబంధించి 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసిన దృష్ట్యా జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు, %చీూూ% నోట తో కలిపి మొత్తం 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.%జుఎవీ% ఈవీఎం ల ద్వారా ఈ ఎన్నిక కోసం 4 బ్యాలెట్ యూనిట్లను వాడుతున్నట్లు తెలిపారు. ఫలితంగా ఓటింగ్ కంపార్ట్మెంట్ సాధారణ సైజు కంటే పెద్దగా ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రిసైడింగ్ అధికారికి తప్ప ఓటర్లకు, ఏజెంట్లకు, ఇతర పోలింగ్ పర్సన్ లు , భద్రతా సిబ్బందికి అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు గుర్తింపు కార్డు కాదని, ఇది ఓటర్ల సౌలభ్యం, సమాచారం కోసం మాత్రమే ఉద్దేశించిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన 12 ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ వెంట ఓటర్లు తీసుకురావడం తప్పనిసరి అన్నారు. ఉప ఎన్నిక పోలింగ్ కోసం 600 ప్రిసైడింగ్ అధికారులు, 600 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1200 మంది ఓపిఓ లను పోలింగ్ పర్సన్ లుగా వినియోగించుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం మిగతా 2లో

## సర్పంచుల రిజర్వేషన్లను ఓర్వలేక పోతున్నరు

- బీసీలకు అడుగడుగునా అన్యాయం
- హైకోర్టు స్టేకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే
- రాజ్యాంగ సవరణ కోసం తెలంగాణ తిరగబడ్డది
- నాలుగేళ్లుగా పదివేల కోట్ల ఫీజులు ఇవ్వడం లేదు
- రూ.300 కోట్లు ఏ మూలకు సరిపోతవి
- వైఖరి మార్చుకోని పార్టీలపై యుద్ధం తప్పదు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతున్నదని, సర్పంచుల రిజర్వేషన్లకు కూడా అగ్రకులాలు ఓర్వలేకపోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18న చేపట్టిన బంధు దేశవ్యాప్తంగా బీసీల చైతన్యానికి దారితీసిందని అన్నారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థుల సదస్సును బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి అజయ్ ల అధ్యక్షతన నిర్వహించారు. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై నిప్పులు గక్కారు. గత నాలుగేళ్లుగా ఫీజుల బకాయిలు రూ.10వేల కోట్లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రూ.1200 కోట్లు ఇస్తామని రూ.300 కోట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని అన్నారు. మొత్తం ఫీజులు విడుదల చేయకుంటే ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. బీసీలంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. హైకోర్టులో బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం సరిగా వాదనలు వినిపించలేదని వెల్లడించారు. జనాభా లెక్కలు, డెడికేషన్ కమిటీ ఆధారాలున్న రిజర్వేషన్లపై స్టే, ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా విమర్శించారు. మహారాష్ట్ర ,యుపి, మధ్యప్రదేశ్, కర్ణాటక లలో హైకోర్టులు, సుప్రీంకోర్టులు కొట్టేస్తున్న, తెలంగాణ ప్రభుత్వం అదే పంతాలో వెళ్లడం బీసీలను మోసగించడమేనని అన్నారు. మిగతా 2లో

# పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత కల్పించి పిల్లల సంఖ్యను మరింత పెంచండి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పూర్వ ప్రాథమిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి,పాఠశాలలో పిల్లల సంఖ్యను మరింత పెంచేందుకు మరింత కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందవన దాసరి పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం జి.బి.పి.ఎస్. సుల్తాన్బజార్ ప్రైమరీ పాఠశాలలను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైమరీ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పాఠశాలలోని ప్రీ ప్రైమరీ సెక్షన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, పిల్లలకు అందుతున్న విద్య బోధన తీరు, ఏప్పటికప్పుడు పాఠశాల గదులు,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలోగల గదిలోని పెయింటింగ్ను పరిశీలించి,పిల్లలతో మమేకమై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ముచ్చటించారు. ప్రీ ప్రైమరీలో పిల్లల సంఖ్య మరింత పెరగాలని,ఉపాధ్యాయులు,పిల్లల సంఖ్య తెలుసుకుని ప్రైమరీ ఇన్స్పెక్టర్కి త్వరలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్. రోహిణి ప్రత్యేకంగా విద్యార్థులకు బుక్స్,మిడ్ డే మీల్స్,ఫర్నిచర్ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారిణి ఆర్. రోహిణి,నాంపల్లి జోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ డా. జి.విశ్వనాథం గుప్తా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి

**మొదటి పేజి తరువాయి :**
పరిధిలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ సమయంలో మహిళల కోసం ప్రత్యేక క్యూ లైన్ లో ఉంటాయన్నారు. దివ్యాంగ ఓటర్ల కోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు మానిటరింగ్ టీములు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. 15 %ంర్% ఎస్ఎస్ టి , 15 ఎఫ్ఎస్ టి టీం లు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2.83 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు .%వీఎిఎ% ఉల్లంఘనలకు పాల్పడ్డ 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. సోషల్ మీడియాలో మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రచారం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.ఓటర్ల సౌలభ్యం కోసం ఈసీఐ నిర్ణయాలు ఈ సారి ఎన్నికలలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌకర్యార్థం పలు నూతన విధానాలను చేపట్టిందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులను సరిగ్గా గుర్తించేందుకు వీలుగా బ్యాలెట్ యూనిట్లలలో ఉంచే పేపర్ లో అభ్యర్థుల ఫోటోలను కలర్ లో ముద్రించనుందని తెలిపారు.



ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ అసిస్టెంట్ కేంద్రమును పెడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అలాగే ప్రతి పోలింగ్ లొకేషన్ లో మొబైల్ డిపాజిట్ కౌంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులలో ఓటర్ల సీరియల్ నంబర్ ,పార్ట్ నంబర్ ను పెద్ద అక్షరాలతో, స్పష్టంగా చదవడానికి వీలుగా ముంద్రిస్తుందన్నారు. బి ఎల్ ఓ ల చేతనే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ: ఓటర్ ఇన్ఫర్మేషన్ సిప్లని బూత్ లెవెల్ అధికారులే ఓటర్లకు పంపిణీ చేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. వీటి ముద్రణ పూర్తయిందని రేపటి నుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. బిఎల్ఓ కాకుండా ఇతరులు ఎవరు పంపిణీ చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ... స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో పారా మిలిటరీ ఫోర్స్ ను మోహరిస్తారని తెలిపారు.మీడియా సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, విజిలెన్స్ ఏఎస్ పి నరసింహ రెడ్డి, వెస్ట్ జోన్ డిసిపి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ అపూర్వ రావు , పిఆర్ఓ దశరథం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ బేగంపేట్ తరపున విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రోడ్డు భద్రతపై టిటిఐ బేగంపేట్ తరపున కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను శుక్రవారం సుల్తాన్‌బజార్ హనుమాన్ టెక్డీలోని ప్రగతి మహా విద్యాలయ కళాశాలలో ప్రత్యేకంగా సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవిస్ జోయల్‌ల ఆదేశాలమేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ డి.సి.పి.-2 సుంకరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మేట్/సీటు బెల్ట్ ధరించడం,ద్విచక్రవాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగ్గా హెల్మేట్ ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు డ్రైవర్,ముందు సీటులో ఉన్నవారు తప్పని సరిగ్గా సీటు బెల్ట్ పెట్టుకోవాలని, వెనుక సీట్లో ఉన్నవారుకూడా బెల్ట్‌ను పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి, వాహనాలను నడపరాదని, మద్యం,మరేదైనా మత్తు పదార్థాల ప్రభావంలోపడి వాహనంను నడపడం చట్టరీత్యా నేరమని,అత్యంత ప్రమాదకరమన్నారు. నిర్దేశించిన వేగ పరిమితులను ఎల్లప్పుడు పాటించాలనిఅతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణం, రెడ్‌లైట్‌వద్ద ఆగడం,గ్రీన్ లైట్‌వద్ద వెళ్ళడంవంటి ఉచిత సిగ్నల్స్‌ను ఖచ్చితంగా పాటించాలన్నారు. తమ వాహనాలనుసరియైన లైన్లో వాహనాన్ని నడపాలని,లైన్ మారేటప్పుడు ఇండికేటర్లను ఉపయోగించాలని, ఆకస్మాత్తుగా లైన్లు మారేకూడదని,ముందుకు వెళ్లున్న వాహనానికి ,మీ వాహనానికి మధ్య సురక్షితమైన దూరాన్ని పాటించాలన్నారు. డ్రైవింగ్ చేస్తున్నపుడు మొబైల్ ఫోన్ మాట్లాటం ,వాడటం చాలా ప్రమాదకరమని,దృష్టి మరలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తమ వాహనాలను ఏప్పటికప్పుడు సర్వీసింగ్ చేసుకుని మంచి కండిషన్లో ఉంచుకోవాలన్నారు. అంబులెన్స్,ఫైర్ ఇంజన్ వంటి అత్యవసర వాహనాలకు వెంటనే దారి ఇవ్వాలని, రోడ్డు దాటడానికి జీబ్రా క్రాసింగ్‌లను పాదాచారుల వంతెలను సబ్ వేలను ఉపయోగించాలని, రోడ్డు దాటేటప్పుడు కుండి, ఏడమ వైపులా జాగ్రత్తగా చూసి వాహనాలు రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతే దాటాలన్నారు. ట్రాఫిక్ అడ్మిన్ ఏ.సి.పి. జి. లక్ష్మణ్ ప్రసంగిస్తూ రోడ్డు భద్రత నియమాలను అందరు తప్పకుండా పాటించాలని, విద్యార్థులు సమాజంలో జరిగే నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత డ్రగ్స్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. బేగంపేట్ టి.టి.ఐ. ఇన్‌స్పెక్టర్ నాగుల ఆశోక్ మాట్లాడుతూ పిపిటి ప్రజేంటేషన్‌ద్వారా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ అందరు రహదారులపై ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ,ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాల డైరెక్టర్ వై. కృష్ణమోహన్ నాయుడు,ప్రొ. డా. ఏ. మాధవి, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రామ్ ఆఫీసర్ శోభారాణి,ఎన్.సి.సి.ఆఫీసర్ టి.పి. సింగ్,హెచ్.డి. అమిత్‌సింగ్‌తోపాటు 400మంది విద్యార్థులు,టి.టి.ఐ. సిబ్బంది సాయికుమార్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం నిర్వహించిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సామాజీక సేవలో నిరంతరం కృషి చేస్తున్న డా. ఎస్.ముజీబ్‌హుస్సేనీ శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు ఉచితంగా బోజనాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వంటి ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ,ఆర్థికంగా ఇబ్బందులు ఏదుర్కొంటున్న రోగులకు,వారి బాగొగులు చూసుకుంటున్న సహాయకులకు తన తల్లిదండ్రుల ట్రస్ట్ తరపున ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మానవ సేవలో భాగమే తాను ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు, ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడంవల్ల,తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంద్వారా ఎంతో మంది రోగులు,వారి సహాయకులు భోజనంను స్వీకరిస్తున్నందుకు, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన వారందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.

## సర్పంచుల రిజర్వేషన్లను ఓర్వలేక పోతున్నరు

**మొదటి పేజి తరువాయి :**శాశ్వత పరిష్కారం రాజ్యాంగ సవరణ మాత్రమేనని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరి మార్చుకోవాలని లేకుంటే వారిపై బీసీల యుద్ధం తప్పదని హెచ్చరించారు. ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. నిరాహార దీక్షలు, ర్యాలీలు, ప్రదర్శనలు వరుసగా పల్లెల నుంచి పట్నాల వరకు జరగాలని అన్నారు. రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి బీసీల చేతిలో భంగపాటు తప్పదని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థి నాయకులు ఆర్ కృష్ణయ్యను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు అనంతయ్య, రాజేందర్, శివ యాదవ్, భాస్కర్, నరేష్ , బాలయ్య, రాజు, జక్కుల వంశీ, మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు ,వేణుగోపాల్, గద్వాల్ రాజు, మధుసూదన్ , ప్రవీణ్ కుమార్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు

## పట్ట పగలే స్కూటీ దొంగతనం....

### ఆ వెంటనే రోడ్డు ప్రమాదం

ధారూర్,మేజర్ న్యూస్ :పట్ట పగలే ఓ వ్యక్తి స్కూటీ దొంగి లించి ఆ వెంటనే రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన ధారూర్ మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కెరెల్లి గ్రామానికి చెందిన బేగరి రాజు తన యొక్క స్కూటీని రోడ్డు పక్కన నిలిపి తన పొలానికి పని నిమిత్తం వెల్లినాడు.ఆ స్కూటీని తాండూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ ఫిరోజ్ తండ్రి చాంద్ పాషా అనే వ్యక్తి దొంగలించి తీసుకొని అతివేగంగా వెళుతూ, దొంగలించిన బండితో ఎదురుగా వస్తున్న ఆటోను గట్టేపల్లి గేట్ సమీపంలో ఢీ కొట్టడం జరిగింది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మారేపల్లి గ్రామస్తులకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.వెంటనే అంబులెన్స్ లో బాధితులను చికిత్స నిమిత్తం వికారాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.బేగరీ రాజు తన బైక్ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేయగా ఆ దొంగిలించిన స్కూటీ నే ప్రమాదానికి గురైందని బయటపడింది. ఈ మేరకు ఎస్సై సున్నం రాఘవేందర్ కేసు నమోదు చేసి,విచారణ చేపట్టగా ఫిరోజ్ పై గతంలోనూ పలు దొంగతనం కేసులు ఉన్నట్లుగా తెలిసిందని ఆయన తెలిపారు.

## మేకవనంపల్లి పిఎసిఎస్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం...

**మోమిన్ పెట్, మేజర్ న్యూస్ :** మోమిన్ పెట్ మండల పరిధిలోని మేకవనంపల్లి పిఎసిఎస్‌లో తెలంగాణ మార్క్ఫెడ్ ద్వార మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని గురువారం డిసిసిబి డైరెక్టర్ / మేకవనంపల్లి పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ళ అంజిరెడ్డి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినట్లుగా, ఈ సీజన్‌లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) క్వింటాల్‌కు రూ. 2400/-లిప్రభుత్వం నిర్ణయించింది. అని తెలిపారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను ఎండబెట్టి, శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.

రైతులు కనీస మద్దతు ధర పొందేందుకు తమ పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఎం ఏ ఓ / ఏఇ ఓ ధృవీకరణ పత్రం తీసుకురావాలని సంఘ చైర్మన్ మరియు సెక్రటరీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొబ్బిలి వినయ్ కుమార్, డైరెక్టర్లు టేకులపల్లి రాజు, బోయిని శేకర్, సొం రెడ్డి, లంబాడీ బాన్య, పోచమ్మ, సువర్ణ, సుదర్శన్ రెడ్డి, నందికంటి బగయ్య, ఉమ్మనోల్ల గోపాలరెడ్డి, మల్లయ్యపార్వతమ్మ, సీఈవో మహమ్మద్ జహంగీర్ అసిస్టెంట్ బాలకృష్ణ, కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి అధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



పెద్దేముల్,మేజర్ న్యూస్ ః పెద్దేము ల్ మండల మంబాపూర్ గ్రామంలో శ్రీ సత్యసా యి కేంద్రం ట్రష్టు రంగాపూర్ అధ్వర్యంలో గురువారం వృద్దులకు దుప్పట్లు పంపిణి చేయడంతో పాటు చిన్నారులకు అక్షరా భ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో రామ్ వెంకట్‌రెడ్డి, నారాయణ, ప్రభాకర్,శివ, రఘునందన్‌తో పాటు మంబాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాశం , మంబాపూర్ దేవాలయ కమిటి చైర్మన్ రాములతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

## మంత్రి సీతక్క, బాబా ఫసియుద్దీన్ ఇంటింటి ప్రచారం





బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గెలిసేందుకు దోహదపడతాయని మంత్రి సీతక్క బోరబండ డివిజన్‌లోని సైట్-3 ప్రచారంలో ఆమె తెలిపారు. గురువారం ఎన్ఆర్ఆర్‌పురం సైట్-3లో నిర్వహించిన ప్రచారంలో మంత్రితో పాటు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు బంద్రు శోభారాణి, ఎఐసిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి, మువ్వ విజయ్ బాబు, కార్పొరేటర్ మస్తఫా, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అదిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 36 ఏళ్ళ వ్యక్తి అదృశ్యం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ ప్రాంతానికి చెందిన 36 ఏళ్ళ వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన ఆలస్యంగా అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్.ఐ. సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.....జియాగూడ ప్రాంతానికి చెందిన లేబర్ పనిచేస్తున్న టి. జితేందర్ సింగ్ ఈనెల 21వ తేదిన ఉస్మానియా ఆసుపత్రివద్ద అదృశ్యం కావడంతో, అతని బావ పి. విష్ణు లిఖిత పూర్వకంగా ఈనెల 22వ తేదిన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. తప్పిపోయిన జితేందర్‌సింగ్ గత కొన్ని నెలలుగా ఫిట్స్‌తో బాధపడుతున్నట్లు,అతను తరచుగా ఉస్మానియా ఆసుపత్రికివెళ్ళి చికిత్స చేయించుకునేవాడని,ఇటీవల కాస్త అతను మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. తప్పిపోయిన సమయంలో మెరూన్ కలర్ షర్ట్,గ్రీన్ కలర్ ప్యాంట్ ధరించినట్లు, ఇతనికి తెలుగు,హిందీ భాషలో మాట్లాడుతాడని,ఛామన ఛాయ, నార్మల్ బ్రౌన్ బ్లాక్, 5.5 ఏత్తు ఉంటాడని, ఇతని ఆచూకి తెలిసిన వారు ఫోన్ 8374159059 నెంబర్‌ను సంప్రదించాలని ఎస్.ఐ. సుభాష్ తెలిపారు. కేసును నమోదు చేసుకుని అఫ్జల్‌గంజ్ పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయండి

## ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. బి. కిషన్‌కుమార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రక్తదానం చేసి,ప్రాణాపాయస్థితిలోఉన్న వారికి పునర్ జన్మను ప్రసాదించినట్లు అవుతుందని, యువకులు రక్తదానం చేయడంవల్ల,ఏలాంటి ఇబ్బంది ఉండదని ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. బి. కిషన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో మల్లేపల్లిలోని అన్వరుల్ ఉలూమ్ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్ల రక్తదానంకూడ ఎంతో గొప్పదని,రక్తదానంవల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడినట్లు అవుతుందని, ఈనెల 27వ తేదిన నిర్వహించే మెగా రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొనాలన్నారు. హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం ప్రసంగిస్తూ అన్వరుల్ ఉలూమ్ విద్యార్థులు తరచుగా తమ పోలీస్ స్టేషన్ తరపున ఏర్పాటు చేసే రక్తదాన శిబిరంలో ఎంతో మంది విద్యార్థులు స్వచ్ఛంధంగా ముందుకువచ్చి,రక్తదానం చేస్తుంటారని,ఈనెల 27వ తేదిన సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నందున, ఈ రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొని,రక్తదానం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్స్,విద్యార్థులు,ఎస్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ : కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో ఆకస్మికంగా మృతి చెందిన దమ్మగళ్ల సాయిలు కుటుంబానికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ రూ.5 వేలు అర్థిక సహాయం అందజేసి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ధశరథ్, శ్రీశైలం, పెబ్బె రాజు, యాదగిరి, మహేందర్, మాధవులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ : మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతికి చెందిన లబ్ధిరులకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరుచేసిన చెక్కులను గురువారం మండల కాంగ్రెస్‌అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతి పరిధిలోని కొల్కులపల్లి, రాజీవ్‌నగర్‌తాండలకు చెందిన పిట్టల పద్మమ్మ, మొగుతాల అలివేలు, గడల రాములమ్మ, సిరగోని మంగమ్మ, మేరావత్ మారోని, మేరావత్ కంసాలి, విజయ, కట్ట యాదమ్మ, చిట్టుపోల్ ధనలక్ష్మిలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను స్థానిక నాయకులతో కలిసి బికెఆర్ పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని ఇర్విన్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డిలతో యువజన నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు యాదయ్య, ఎర్కలి శివగౌడ్‌లు పంపిణీ చేశారు.

# హిందువులపై, హిందు దేవాలయాలపై దాడులను ఖండిస్తున్నాం

## బీజేపీ మండల ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్

కందుకూరు, మేజర్‌న్యూస్ ): హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడులను ఖండిస్తున్నామని మాజీ సర్పంచ్, మండల ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్ అన్నారు.పోచారం సమీపంలో గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోనుపై ఎంఐఎం గుండాలు దాడి హేయమైన చర్య అని అన్నారు. హిందువులు ఏకమవుతారనే నిజాన్ని గ్రహించిన ప్రభుత్వం పన్నిన కుట్రతో ప్రశాంత్ సింగ్ లాంటి వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎంఐఎం అజెండాతో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గుర్తు చేస్తుందన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆరోపించారు. హిందూ సమాజంపై జరుగుతున్న అగయిత్యాలు భారతీయ జనతాపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు.

# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పుకై రైతుల దీక్ష



కేశంపేట, మేజర్‌న్యూస్ : రీజినల్ రింగు రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలంటూ కేశంపేట మండలం నిర్దవెల్లి, తొమ్మిదిరేకుల గ్రామాల రైతులు గురువారం మండల కేంద్రంలో ఒకరోజు రిలే దీక్షకు పూనుకున్నారు. రీజినల్ రింగు రోడ్డులో నిరుపేద రైతుల భూములు కోల్పోకుండా ప్రభుత్వం అలైన్‌మెంట్ మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల దీక్షకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, సీపీఎం నాయకులు జగన్, శ్రీనునాయక్, బేరి శ్రీనివాస్, వెంకటయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, రంగయ్య, జంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహాధర్నాను జయప్రదం చేయండి

## బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకుడు గ్యార ప్రదీప్

మంచాల, మేజర్ న్యూస్ : నేడు ఇందిరాపార్క్‌లో జరిగే బీసీ మహాధర్నాను జయప్రదం చేయాలని బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకుడు గ్యార ప్రదీప్ పిలుపునిచ్చారు. గురు వారం ఆయన మండల కేంద్రంలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ... బీసీ రిజర్వే షన్లు 42 శాతం సాధించడం కోసం జిస్టిస్ ఈశ్వరయ్య, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ విశారదన్ మహరాజ్, చైర్మెన్ టి.చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్, ఈ ముగ్గురి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నేడు ఇందిరా పార్క్ వేదికగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్‌తో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాధర్నాకు బీసీలు, యువకులు, విద్యావంతులు మేధావులు అధిక సంఖ్యల్లో హాజరు కావాలని కోరారు.

IN THE COURT OF HON'BLE
ADDL. SENIOR CIVIL JUDGE,
MEDCHAL MALKAJGIRI DIST.
AT: KUSHAIGUDA
O.S.NO. 722 OF 2025

Between:
1. Madduri Niranjan S/o M. Satyanarayana Aged about 45 years, Occ: Pvt. Service.
2. Madduri Dev Harsha Reddy S/o Madduri Niranjan, Aged about 16 years, Student, Rep. by his Natural Guardian and Father Madduri Niranjan
Both are R/o 1-18-58/1, MES Colony, Near MES Bus Stop, Venkatapuram, VTC Lothukunta, Alwal, Medchal Malkajgiri Dist. ...Plaintiffs
and
1. The Tahsildar, MRO, Alwal, Medchal Malkajgiri dist - 500 010
2. All Concerned ...Defendants
To
D-2 All Concerned
Where as the Plaintiffs herein have filed above suit for declaration of Legal Heirs to declare them as legal heirs of late Triveni Kumari Sanikommu, W/o Madduri Niranjan expired on 25-03-2025, the above suit is posted to 06-11-2025 you are hereby summoned to appear before the Hon'ble court either in person or through your Advocate with your defense if any at 10.30 AM on the above said date before the Hon'ble court failing which the suit will be heard and determined ex-parte.
(By order of the Hon'ble court)
**T. GANDHI,** Advocate
1-4-211/E/15, Sadhanavihar Colony,
Kapra, Hyderabad,
Mobile No. 8790436405

# ఆకట్టుకున్న కుప్పా శ్రీనివాస శాస్త్రి ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కార్తీక మాసం సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం – శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం శారదానగర్ వారి సంయుక్త ఆద్వర్యంలో రెండవ రోజు ఆధ్యాత్మిక ప్రవచన కర్త, వేద పండితులు డాక్టర్ కుప్పా శ్రీనివాస శాస్త్రి చే అజామీళో పాఖ్యానం ప్రవచనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మహిళా భక్తులు, దేవాలయ కార్యవర్గ సభ్యులు విశేషంగా హాజరై జయప్రదం చేశారు. ప్రవచన కార్యక్రమానికి ముదు దేవాలయ కార్యవర్గ సభ్యులు యజ్ఞ భగవాన్ అధ్యక్షులు, సుబ్బారావు కార్యదర్శి, ఇతర ప్రముఖులు డాక్టర్ కుప్పా శ్రీనివాస శాస్త్రిని సన్మానించి సత్కరించారు. కార్యక్రమానికి సహకరించిన దేవాలయ కార్యవర్గ సభ్యులకు, సన్మానించిన పెద్దలకు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన సుగ్గున శ్రీ రాములుకు వనస్థలిపురం భక్త సమాజం తరపున సిహెచ్.వి.ఆర్.కె మూర్తి దన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

### వేమన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ....

# కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి దంపతులు పూజలు

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్‌లోని వేమన రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన వేమన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ దంపతులు మంజుల రఘునాథ్,రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన రెడ్డి కాలనీలో నూతనంగా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం కాలనీ వాసుల సమిష్టి కృషితో నిర్మాణం చేపట్టారని అభినందించారు.ఈ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశాలు, కాలనీ అభివృద్ధికి నివాసితుల సంక్షేమానికి ఈ నూతన కార్యాలయం కేంద్రంగా పనిచేయాలని ఆకాంక్షించారు..అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో



వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి కార్యవర్గ సభ్యులు, కాలనీ పెద్దలు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్క్ పనులను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 15.50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న పార్క్‌లో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ స్థలమును కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంబందిత ఇంజనీరింగ్ విభాగంఎఈ కార్తీక్ తో కలిసి పర్యవేక్షించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి లెవెల్స్ సరి చూసుకుంటు వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని, పార్కును అభివృద్ధి చేసే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్బంగా కార్పోరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీలను రౌడీలనడం.. బీఆర్ఎస్ నేతల దొరల తనానికి నిదర్శనం

### టీపీసీసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపించినా బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన ఆ పార్టీ నేతలు బీసీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ కుటుంబాన్ని రౌడీలనడం కేసీఆర్ దొర తనానికి నిదర్శనం అని టీపీసీసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మండిపడ్డారు. డివిజన్ పరిధిలోని బంగారుమైసమ్మ పరిసరాల బస్తీలలో శుక్రవారం సధాకర్ గౌడ్ పాదయాత్ర చేస్తు ఇంటింటికి వెళ్లి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చలన్న సంకల్పముతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా కృషి చేస్తున్నారు.



ఈ మేరకు మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల కష్టాలు తీర్చాలని 150 కోట్ల నిధులతో ప్రతీ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టడం దీనికి నిదర్శనం అని స్పష్టం చేశారు. దొరల తత్వం ఉన్న కేసీఆర్, కేటీఆర్ మాటలను నమ్మకుండ రానున్న ఎన్నికల్లో మీకు ఎల్లప్పుడు అండగా ఉండే నాయకునికి బలాన్ని చేకూర్చుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని బండి సధాకర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలను అనుగదొక్కడానికి వారిని రౌడీలనడం కేసీఆర్‌కు మొదటి నుండి అలవాటే, కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు టికెట్ కేటాయించిన అక్కస్సును తట్టుకోలేక నవీన్ యాదవ్ కుటుంబంపై రౌడీ ముద్ర వేయడానికి బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాన్ని ఇక్కడి ప్రజలు పట్టించుకోవడంలేదు. నవీన్ యాదవ్ చేసిన సమాజిక సేవ, ప్రజల కష్టసుఖాల్లో ఆయన అందిస్తున్న సహాకరం కారణంగా వారు నవీన్ యాదవ్‌ను తమ కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారు.

రానున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు నవీన్ యాదవ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించడానికి సిద్దంగా ఉన్నారని సధాకర్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కెనడీ, జాన్, జోసఫ్, పీటర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు ద్వారా అభివృద్ధి సాధ్యం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఎంఐఎం మద్దతు ఇవ్వడం తో షేక్ పేట లో నవీన్ యాదవ్ గెలుపు కి ప్రచారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ సోదరుడు వెంకట్ యాదవ్ షేక్ పేట మారుతి నగర్ ప్రైమ్ యూనిట్ సందర్శించి యూనిట్ అధ్యక్షులు బోయమానా వంశీ కృష్ణ తో పాటు పలువుర్ని కలిసి వారు చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకున్నారు. జూబ్లీహిల్స్ లో అభివృద్ధి జరగాలంటే నవీన్ యాదవ్ గెలవాలని వెంకట్ యాదవ్ సూచించారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన రవీందర్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను శుక్రవారం శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. వ్యవసాయ క్షేత్రంలో కలిసి ఆయనకు శాలువాను అందించారు. శేరిలింగంపల్లి లోని కార్యక్రమాలు, పార్టీ విధానాలపై అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను రవీందర్ యాదవ్ కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార శైలిని చర్చించారు. జూబ్లీహిల్స్ లో భారాస బంపర్ మెజార్టీతో గెలవబోతుందని రవీందర్ యాదవ్ గులాబీ బాస్ కేసీఆర్ కు వెల్లడించారు. అనంతరం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్ దే అన్నారు. నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా జూబ్లీహిల్స్ తో పాటు అన్ని ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు, రోడ్లు, డ్రైనేజీ, గ్రీనరీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించారని కొనియాడారు.

## తండ్రికి అండగా ఉన్నారు.. తల్లినీ ఆశీర్వదించండి

### ఓటర్లకు మాగంటి గోపీనాథ్ కుమార్తెల విజ్ఞప్తి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. గత 15 యేండ్లుగా మీరు మా కుటుంబంపై చూపిన ఆప్యాయతను మేము ఎప్పుడు మరచిపోము. మా తండ్రి, మీ నాయకుడు స్వర్గీయ మాగంటి గోపీనాథ్‌కు ఇంత కాలం అండగా ఉన్నారు. ఈ కుటుంబ బంధం కొనసాగింపులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మా తల్లి మాగంటి సునితా గోపీనాథ్‌ను సైతం ఆశీర్వదించాలని మాగంటి గోపీనాథ్ కుమార్తెలు అక్షర, దిశిర ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఛత్రపతి శివాజి నగర్, బంజారనగర్ బస్తీలలో అక్షర, దిశిర గురువారం పాదయాత్ర చేశారు. ఇంటింటికి వెళ్లి రాజకీయాలు చేయడానికి కాదు మా నాన్న ప్రజలకు అందించిన సేవలను కొనసాగించాలి అలాగే ఆయన ఆశయసాధనకు మా వంతు కృషి చేయాలంటే నియోజకవర్గం నాయకురాలుగా మా తల్లి మాగంటి సునిత ఉండాల్సిన అవసరముంది. ఇందుకు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటు కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునితను గెలిపించాలని ప్రజలను వేడుకుంటు కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, మహిళా నేత కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఉద్యమంగా బీసీ రిజర్వేషన్ డిమాండ్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీసీ ఎస్సీ ఎస్టీ –జే ఏ సీ ఆధ్వర్యంలో ఇందిరపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. 42 శాతం బీసీ రిజ్వర్వేషన్ల చట్టాన్ని 9వ షెడ్యూల్ ల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో ఈ ధర్నా నిర్వహించారు. టీ. చిరంజీవులు రిటైర్డ్ ఐ ఏ ఎస్ ధర్నాకు అధ్యక్షత వహించారు. జస్టిస్ ఈశ్వరయ్య /డా. విశారదన్ జాక్ కన్వీనర్ ధర్నాను సమన్వయం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యుడలు వి. హనుమంత రావు /మధు యాష్కి గౌడ్ / బూర నర్సయ్య గౌడ్ లు ధర్నాకు సంఘీభావం తెలిపారు. బీ జే పీ వైఖరిలో స్పష్టత లేదని బూర నర్సయ్య గౌడ్ కు నిరసన సెగ తగిలింది. మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కలసి వచ్చేవారిని కలుపుకు పోవాలని సూచించారు. విశారదన్ మాట్లాడుతూ బీసీ ఉద్యమ విశ్వరూపాన్ని కార్యాచరణాన్ని సైద్ధాంతిక భూమికను సుదీర్ఘంగా వివరించారు. తప్పు బీ జే పీ పైనెట్టి బీసీలను బీ జే పీ పైకి ఉసి కోల్పేలా సీ ఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహిస్తే మోసపోయేది లేదని విశారదన్ హెచ్చరించారు. ఉద్యమకారులు కాదు సీ ఎం రేవంత్ రెడ్డే బీ సీ ల కోసం పీ ఎం మోడీ పై పోరు చేయాలని సూచించారు. ఈ ధర్నా లో బీ ఆర్ ఎస్ నేత మధు సూదనా చారి / సీపీ ఎం ప్రధాన కార్య దర్శి జాన్ వెస్లీ /డా. చెరుకు సుధాకర్ /ప్రొ. పీ ఎల్ విశ్వేశ్వర్ రావు పాల్గొన్నారు. బీహార్ నుండి బీసీ నేతలు సూరజ్ మండల్ హరి శ్చంద్ర మండల్ పాల్గొన్నారు. ఇక ప్రతి పల్లె లో బీసీ ఉద్యమం తీవ్ర రూపం దరిస్తుందని బీ సీ నేతలు పేర్కొన్నారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ పాత కమిటీ కొనసాగింపుకు ఏకగ్రీవ తీర్మానం

- జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం
- అధ్యక్షుడు ఎన్.బాలరాజు, ప్రధాన కార్యదర్శి వై.విశాల్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సమావేశం శుక్రవారం గాంధీ పార్క్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ 518/23 పాత కమిటీని కొనసాగించేం దుకు మెజార్టీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో, రానున్న రెండు సంవత్సరాలు పాటు ఇదే కమిటీ కొనసాగుతుంది. మల్కా జిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్. బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వై.విశాల్ యాదవ్, కోశా ధికారిగా ఎం.డి. రెహమాన్, సలహాదారులు గా డి.మోహన్ రావు, జీ.సునీల్ రెడ్డి, కే.రాజే శ్వర్ రెడ్డి, బి.బిక్షపతి, టి.మాధవ రాయుడు, జి.సంగమేష్, గౌరవ అధ్యక్షులుగా డి.రవి కుమార్, ఉపాధ్యక్షులుగా, పవన్ కుమార్, మనోహర్, కె.సుబ్బారావు, కార్యదర్శులుగా లక్ష్మారెడ్డి, సుధాకర్, కుమ్మరి రాజు, కమిటీ సభ్యులుగా మహేందర్, నాగరాజు, ప్రభాకర్, ప్రశాంత్, సత్యనారాయణ, సంతోష్ కుమార్ తదితరులు కొనసాగనున్నారు. ఈ సంద ర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. బాలరాజు, వై.విశాల్ యాదవ్ లు మాట్లాడు తూ, జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేయనునట్లు వారు తెలిపారు. భవిష్య త్తులో కూడా మల్కాజిగిరి సర్కిల్లో పని చేస్తు న్న జర్నలిస్టులు ఎలాంటి ఇబ్బందులు ఎదు ర్కొన్నా వారి సమస్య పరిష్కరించేందుకు ముందుంటామన్నారు. ఇప్పటికే మల్కాజిగి రిలో పని చేస్తున్న విలేకరులకు



ఈఎస్ఐ లాంటి ఆరోగ్య విధానాన్ని మొదటిసారి ప్రెస్ క్లబ్ అందించిందన్నారు. అదే విధంగా ప్రమా దాలకు గురైన విలేకరులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, ప్రెస్ క్లబ్ సభ్యులు అందరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాల నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి విలేకరులు పలువురు పాల్గొన్నారు.

## ఇంటింట ప్రచారంలో దూసుకుపోతున్న మాగంటి సునీత



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్నారు. యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్ బి %డ%సీ బ్లాక్ లో స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి గోపీనాథ్ చేసిన మేలు మరువలేనిదని, వారి బాటలో పయనిస్తామని, ఉప ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతా ఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, మాజీ ఎమ్మెల్యే



సాయన్న కుమార్తె నివేదిత, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నర్సింగ్ దాస్, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## షేక్ పేట్ డివిజన్‌లో నవీన్ యాదవ్ ఆత్మీయ కలయిక



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్ పేట్ డివిజన్ పెద్ద మసీదు దగ్గర నమాజు చేసుకొని బయటకు వచ్చిన మైనార్టీ సోదరులను ఆత్మీయంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కలిశారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి పెద్దపెట్ట వేస్తుందని.. నవం బర్ 11న జరిగే ఉప ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపైన ఓటు వేసి వేయి ంచి జూబ్లీహిల్స్ నియోజక వర్గ అభివృద్ధిలో భాగ్య స్వాములు కావాలని మైనార్టీ సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనార్టీ సోదరులు.. కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుక..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాసన మండలి సభ్యులు అంజిరెడ్డి కుమారుడి పెళ్లి ఆర్భాటంగా జరిగింది. ఈ పెళ్లికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా విచ్చేసి అంజి రెడ్డి కి, నూతన వధూ వరుల కు శుభాకాంక్షలు అందించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, ఇతర నేతలు, ప్రముఖులు కూడా పెళ్లి కి హాజరు అయి వధూ వరులకు, అంజి రెడ్డి కి శుభాకాంక్షలు అందించారు

## ఫార్మసీ ఆఫీసర్ల సంబరాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి ఎం హెచ్ ఓ, డాక్టర్ లలిత దేవి**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్స్ సంబరాలు జిల్లా అధ్యక్షులు సురేష్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య శాఖ అధికారి, డాక్టర్ లలితా దేవి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫార్మసిస్టులకు ఫార్మసీ ఆఫీసర్ లుగా గుర్తిస్తూ జీవో ఇచ్చిన సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో ఫార్మసీ ఆఫీసర్ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సంబరాల్లో పాల్గొన్న ఫార్మాసిస్టులందరకీ రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎండిచ్చు డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ.. ఫార్మసిస్టులు 40 ఏళ్ల కల నెరవేర్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఫార్మసీ ఆఫీసర్ జీవో రావడం హర్షించదగ్గ విషయముగా పేర్కొన్నారు.

## ధర్నాలో సీడీ ఆవిష్కరణ!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బిజినాపల్లి మండల కేంద్రానికి చెందిన గుంపాల జయరాజు, అలుగు దశరథం,ఇద్దరు నిర్మాతలు డీజే మాస్ బిట్స్ అనే యూట్యూబ్ ఛానల్ లో మహాత్మ జ్యోతిబాపూలే వీడియో పాటను ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర బీసీ మహాధర్నలో బిజినాపల్లి గ్రామానికి చెందిన బోనాసి రాజు స్వీయ రచన చేసిన పాటను పుష్ప –2 సినిమా ఫేమ్ సింగర్ కందుకూరి శంకర్ బాబు ఆలాపించగా,కోడుపర్తి విజయ్ కాంత్,బోనాసి రాజు సహకార గానం అందించారు. జ్యోతిబాపూలే పాట సిడి ఆవిష్కరణ చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్, జస్టిస్ ఈశ్వరయ్య హైకోర్టు, విశారదన్ మహారాజు గార్ల చేతుల మీదుగా ఈ పాటల సిడిని ఆవిష్కరించడం జరిగింది. మాలి కులానికి చెందిన మహారాష్ట్ర మహా నాయకుడు మహాత్మ జ్యోతిబాపూలే జీవిత స్ఫూర్తిని ఈ పాటలో వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు గుంపాల జయరాజు, అలుగు దశరథం, సత్యశీల సాగర్,భగవంతు,వంగ రామన్ గౌడ్,బిజినపల్లి మండలం బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివతత్వం విశ్వవ్యాప్తం కావాలి

● శివతత్వం పెంచడమే జీవిత లక్ష్యం ● ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక, శారీరక ప్రశాంతత ● సనాతన ధర్మాన్ని కాపాడుదాం – హిందుత్వాన్ని పెంచుదాం ● తెలంగాణ శివ స్వాముల రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపుం,మేజర్‌న్యూస్ఃశ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో తెలంగాణ శివ స్వాముల రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది శివ స్వాములు శివ మాల దారణ శివ దీక్ష ధరించారు. ప్రతి ఒక్క శివ స్వామికి బట్టలు, మాలలు ఉచితంగా శివ గురు స్వామి సతీష్‌కుమార్‌గౌడ్ అందజేశారు. 41 రోజులు శివ స్వాములకు, అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు నిత్య అన్నదానం శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. గత 15 సంవత్సరాలుగా శివ మాల ధరించి తనతో పాటు చాలా మంది యువతకు శివ మాలలు ధరింప చేసి వారికి కావాల్సిన పలహారం, వసతి, ఉచిత ప్రయాణం సౌకర్యాలు కల్పిస్తున్నారు శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా 50 మందికి శివ మాల ధారణ చేశారు. వారందరికి ఆలయంలోనే పలహారం, వసతి ఏర్పాటు చేశారు. మాలాధారణల సమయంలో ఆలయంలో 41 రోజులు ప్రతి ఒక్క స్వామికి నిత్య అన్నదానం చేపట్టారు. అందుకు కావాల్సిన అన్ని రకాల వస్తువులను సమకూర్చుకున్నారు. ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానసిక, శారీరక సంతృప్తి దక్కుతుందని తద్వారా మంచి సమాజ నిర్మాణం సాగుతుందని ఈ సందర్భంగా శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని, హిందుత్వాన్ని పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శివ తత్వం విశ్వ వ్యాప్తం కావాలని, శివ తత్వాన్ని పెంపొందించడమే తన జీవిత లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగుతున్నానని తెలిపారు.



# సైబరాబాద్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసు విభాగాన్ని, ప్రజా భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైబరాబాద్ మహిళా, శిశు భద్రతా విభాగం డీసీపీ సృజన కర్ణం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డీసీపీ సృజన కర్ణం మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువుపైనే కాకుండా సామాజిక సమస్యలపై, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి కూడా తెలుసుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్ ఎలా పనిచేస్తుంది, ప్రజా భద్రత కోసం పోలీసులు ఎలా కృషి చేస్తారు అనే విషయాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని డీసీపీ తెలిపారు.సైబరాబాద్ పరిధిలోని సన్‌షైన్ గ్లోబల్ స్కూల్, ఇండియన్ పీపుల్ స్కూల్, శ్రీ గౌతమ్ హై స్కూల్ తో పాటు ఇతర పాఠశాలలకు చెందిన సుమారు 550 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ లో బాంబ్ డిస్పోజల్ టీమ్ బాంబ్ సూట్, బాంబ్ బ్లాంకెట్, వెహికల్ సెర్చ్ మిర్రర్, వివిధ మెటల్ డిటెక్టర్లు వంటి బాంబుల గుర్తింపు, నిర్వీర్యం చేసే పరికరాలను ప్రదర్శించారు. స్నిఫర్ డాగ్స్ (వాసన పసిగట్టే శునకాలు) పేలుడు పదార్థాలను గుర్తించే తమ నైపుణ్యాలను ప్రదర్శించగా, బృందాలు ఎన్ ఎల్ జేడీ, ఎఫ్ ఓ ఎస్ ఎస్ వంటి అధునాతన సాధనాల వినియోగాన్ని పోలీసులు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బ్యాండ్ డ్రిల్, మౌంటెడ్ పోలీస్ (అశ్విక దళం) గుర్రపు స్వారీ ప్రదర్శన, స్పెషల్ పార్టీ సైలెంట్ డ్రిల్ కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కార్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, కార్ హెచ్‌క్యూ ఏసీపీ అరుణ్ కుమార్, డబ్ల్యు అండ్ సీఎస్‌డబ్ల్యు ఇన్స్పెక్టర్ యాదయ్య, ఏహెచ్‌టియు ఇన్స్పెక్టర్ జేమ్స్ బాబు, ఎంటిఓఐ ఆర్ఐ ప్రశాంత్ బాబు, ఎంటిఓ %××% ఆర్ఐ వీరలింగం, స్టోర్స్ ఆర్ఐ నాగరాజు రెడ్డి, ఎస్టేట్ ఆఫీస్ ఆర్ఐ హిమాకర్, బిడి టీమ్ ఆర్ఐ నాగరాజు, స్పెషల్ పార్టీ అండ్ అడ్మిన్ ఆర్ఐ జంగయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం ముఖ్యమైన ప్రాథమిక చర్యలు తీసుకోవాలి

### ఇతర రాష్ట్రాల రవాణా శాఖలతో కలిసి అంతర్ రాష్ట్ర బస్సుల బధ్రత పై ఉమ్మడి చర్యలు తీసుకోవాలి

### కర్నూలు బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ సిహెచ్.వి.ఆర్.కె మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రయాణం ఒక పండుగలా మొదలైనా క్షణం అజాగ్రత్త, చిరు అలసత్వం. తెలియని మలుపులో వేగం, విధి రాతలా విషాదాన్ని మిగిలిస్తుంది. నిబంధనలే ప్రాణ రక్షణ, వేగమే ప్రమాదపు నిచ్చేన చిరునవ్వుతో బయలు దేరిన ప్రయాణం విషాదపు సంఘటనను మిగిల్చిడడం బాదాకరం అని కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ సిహెచ్.వి.ఆర్.కె మూర్తి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణపై అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. **పటిష్ట తనిఖీలు :** బస్సుల ఫిట్‌నెస్, బధ్రతా ప్రమాణాలను (అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు, ) కఠినంగా క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. **వేగ నియంత్రణ :** వేగ నియంత్రణ పరికరాలను తప్పనిసరి చేసి, ఓవర్ స్పీడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే పర్మిట్లు రద్దు చేయాలి. **డ్రైవర్ల బాధ్యత :** డ్రైవర్లకు సరైన విశ్రాంతి, శిక్షణ తప్పనిసరి చేయాలి. నిర్లక్ష్యం వహిస్తే కఠిన శిక్షలు విధించాలి. **ప్రైవేట్ బస్సుల నియంత్రణ :** ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య అనారోగ్యకర పోటీని నివారించి, వారి నిబంధనల అమలు ను పర్యవేక్షించాలి. **రహదారి భద్రత :** ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ( బ్లాక్ స్పాట్స్ ) గుర్తించి రహదారుల నిర్మాణ లోపాలను సరిదిద్దాలి. **సమన్వయం :** ఇతర రాష్ట్రాల రవాణా శాఖలతో కలిసి అంతర్ రాష్ట్రాల రవాణా శాఖలతో కలిసి అంతర్ – రాష్ట్ర బస్సుల భద్రతపై ఉమ్మడి చర్యలు తీసుకోవాలి అంటు ప్రమా దాల నివారణపై ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ సిహెచ్.వి. ఆర్.కె మూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సంఘీభావం



ఇందిరా పార్క్ బీసీ మహా ధర్నా లో బీసీ ఉద్యమ నాయకుడు డాక్టర్ చిక్కా దేవదాసు పాల్గొన్నారు. : **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

## గాంధీనగర్‌లో ఘనంగా 'గ్యార్వీ ఫరీఫ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ లో 'గ్యార్వీ ఫరీఫ్'వేడుక భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఫయూక్ అలీ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్యార్వీ ఫరీఫ్' వేడుకకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ మైనారిటీ నాయకుడు షకీల్, ఫరాజ్ తన్వీర్ హజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పేదలకు అన్న దానం చేశారు. అనంతరం గ్యార్వీ జెండాతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిక్ బాయ్షు, షఫిక్ బాయ్, రఫిక్ బాయ్, తోఫిక్ బాయ్, జావేద్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

**పంజాగుట్ట పోలీస్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి.**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని జివికే మాల్ సమీపంలోని ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది.పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఆర్పీసీ ఎం.అంజయ్య పేట్రోలింగ్ డ్యూటీలో ఉన్న సమయంలో ఈ ఘటన బయటపడింది. 22 అక్టోబర్ ఉదయం సుమారు 9 గంటల సమయంలో నందీశ్వర్ రెడ్డి అనే వ్యక్తి 100 నంబర్‌కు ఫోన్ చేసి జివికే మాల్ దగ్గరలోని ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌పై ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నాడని సమాచారం ఇచ్చాడు.పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించగా, ఆ వ్యక్తి అప్పటికే మృతిచెందినట్లు తేలింది. మృతుడు ఆకుపచ్చ రంగు టీషర్ట్, బూడిదరంగు స్వెటర్, బూడిదరంగు షార్ట్ ధరించి ఉన్నాడు. మృతుడి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లభించలేదు.పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, శవాన్ని భద్రపరిచారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## యూసుఫ్ గూడ డివిజన్ గణపతి కాంప్లెక్స్ వద్ద వర్షా యాదవ్ ఇంటింటా ప్రచారం

### నవీన్ యాదవ్ ని గెలిపించాలని విజ్ఞప్తి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్ గణపతి కాంప్లెక్స్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ.. ప్రతి ఒక్కరూ నవీన్ యాదవ్ చేతి గుర్తుపైన ఓటు వేసి వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ పాల్గొని ప్రజలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు. మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ దీక్షకు "మాస్" మద్దతు

**● గ్రామ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమం కొనసాగిస్తాం ● బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు నిరంతర పోరాటం చేస్తాం ● బీసీ రిజర్వేషన్ల సాధన కోసమే మన ఆలోచన సాధన సమితి (మాస్) స్థాపించాం : అధ్యక్షుడు కటకం నర్సింగరావు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు నిరంతర పోరాటం చేయాల్సిందేనని, నా ఆలోచన సాధన సమితి "మాస్" వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు ప్రకటించారు. శుక్రవారం ఇందిరా పార్క్ లో జరిగిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42% బిసి రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో 42% రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రావు సుమారు 70 మంది సభ్యులతో ర్యాలీగా ధర్నాకు హాజరు అవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కటకం నర్సింగ్ రావు బీసీ ఎస్టీ ఎస్సిలు చైతన్యం అయితేనే రాజ్యాధికారం వస్తుంది అని మనవి కానీ పార్టీ జెండాలు సిద్ధాంతాలు, పక్కన పెట్టి మేము ఎంతో మాకు అంత మీరు ఎంతో మీకు అంత రిజర్వేషన్స్ రాజ్యాంగ ప్రకారం తీసుకోవాలి అని నినాదించారు.. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త, విద్యాసాగర్, కోరంగి దుర్గ రాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చరబోయిన శ్రీనివాసులు యాదవ్, గోద మల్లికార్జున గౌడ్, చుక్కల సత్యనారాయణ, నక్క కాశినాథ్, పెద్దపూర బ్రహ్మయ్య, మాంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, సంత్యం రజక, గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, మారోజు రాజు చారి, భరద్వాజ్, నరహరి చారి, ఆలేటి యాదగిరి సాగర్, కైరంకొండ నర్సింగ్, శ్రీకాంత్, రామచంద్ర గౌడ్, సుంచు వాసు, మరియు బీసీ మేధావులు విద్యావేత్తలు ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు

**● శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు ● కేక్ తినిపించి అభినందించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. గ్రూపులకతీతంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ శ్రేణులు పిడికిటి గోపాల్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు గోపాల్ చౌదరిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడే నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫణి కుమార్ చలసాని నలిని, కాంత్, రాజుముదిరాజ్, కిట్టు శ్రవణ్ కళ్యాణ్ కామినేని శ్రీనివాస్,ఆల్విన్ సునీల్,పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్ల సాధనకు యుద్ధం

**● బీసీల మహాధర్నా సక్సెస్ ● తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేందుకు పోరాటం ● రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రకటన ● కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ హాజరు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ప్రముఖ బిసి ఉద్యమ నేతలు శుక్రవారం ప్రకటించారు . బీసీల 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు ప్రకటించారు. శుక్రవారం నాడు 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాజీఐఎఎస్ అధికారి టి చిరంజీవులు ,బీసిపిఎఫ్ అధ్యక్షులు బాలగోని బాలరాజు గౌడ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విషారదన్ మహారాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహించారు సభకు మాజీ ఐఎఎస్ చిరంజీవులు అధ్యక్షత వహించగా తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీలు వి హనుమంతరావు బుర్ర నర్సయ్య,మధుయాష్కి గౌడ్, మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఈరపత్రి అనిల్ ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,బిపి మండల్ మనవడు సూరజ్ మండల్ మరో జాతీయ నేత హరిచంద్ర మండల్ మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ రాజకీయాలలో బడుగులు ప్రవేశించకుండా ప్రజలకు రాజకీయాలను అత్యంత ఖరీదైన ప్రక్రియలుగా మార్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు అగ్రకులాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని సంపాదన కేంద్రకృతం చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంలో చిత్తశుద్ధితోటి వ్యవహరించడం లేదని జస్టిస్ ఈశ్వరయ్య ఆరోపించారు మాజీ ఎంపీ వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని బడ్జెట్లో బీసీల వాటా ఇచ్చే ందుకు ముఖ్యమంత్రిని కోరుతాన వీహెచ్ హామీ ఇచ్చారు మాజీ ఎంపీ బుర్ర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము కామారెడ్డి డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు .సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు శత్రువులు ఎవరో స్పష్టంగా తెలుసుకొని శత్రువులపై యుద్ధం చేయాలని, బీసీలు చేసే ప్రతి పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణంగా అండగా నిలుస్తుందని అని చెప్పారు.డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీల కోసం కొట్లాడం లేదని విమర్శించారు జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తమిళనాడులో పెరియార్ ఆదర్శంగా తెలంగాణలో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ మధుయాష్ కి మాట్లాడుతూ ఒక నెత్తురు చుక్క రాలకుండా బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ మహారాజ్ రాష్ట్రంలో రెండు కోట్ల మంది బీసీల ఆకాంక్షలు బీసీ రిజర్వేషన్లు నెరవేర్చేందుకు వ్యూహంతో కూడిన రాష్ట్ర వ్యాప్త పోరాటాలు చేస్తామని, ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ ఫ్రెండ్ నేతలు ఐలి వెంకన్న గౌడ్ దుర్గయ్య గౌడ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు చామకూర రాజు కె.వి గౌడ్ చెన్నా శ్రీకాంత్, వేణు, కొండల గౌడ్, మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు కార్యవర్గ సభ్యులు మంగలి పల్లి శంకర్ లతోపాటు పలువురు ఏఐఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పున్నం దేవరాజ్ గౌడ్ బీసీ సంఘాల నేతలు కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ రాపోలు జ్ఞానేశ్వర్ ఎర్రమాద వెంకన్న లింగేష్ యాదవ్ పెద్ది జగదీష్ , బొమ్మ రఘురామ్ నేత సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయం





మాడ్గుల, మేజర్‌న్యూస్ : సంక్షేమ, అభివృద్ధి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలన్నింటిని సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు ఆయన వివరించారు. మాడ్గుల మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం తహసీల్దార్ వినయ్‌సాగర్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌రెడ్డి, మైనర్ ఇరిగేషన్ శాఖ ఈఈ శ్రీకాంత్, ఏఈఈ విశ్వనాథ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, ఆయాశాఖల అధికారులు, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదే విధంగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి-82 ఉపకాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన మండల పరిధిలోని అవురుపల్లి, దొడ్లపహాడ్, నాగిల్ల, అప్పారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 20మంది రైతులకు ప్రభుత్వం మంజూరుచేసిన భూపరిహారం చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి, మైనర్ ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్‌లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాడ్గుల, ఆమనగల్లు మండలాల పరిధిలో కెఎల్ఐ డి-82 ఉపకాలువకు భూములు కోల్పోయిన రైతులు సుమారు 70మందికి పైగా వున్నప్పటికి వారికి 2కోట్ల 15లక్షల రూపాయల పరిహారం ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 45మందికి మాత్రమే పరిహారం చెక్కులు అందజేయడం జరిగిందని, మిగతా రైతుల వివరాలు ఇరిగేషన్‌శాఖ వద్ద అందుబాటులో లేనందున ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి మిగతా రైతులందరికి పరిహారం చెక్కులు అందించాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు, మాడ్గుల మండలాలకు సాగునీరందించే డి-82 ఉపకాలువ పూర్తిలో గత పాలకులు నిర్లక్ష్య వైఖరి అవలంభించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే పెండింగ్ పనులు పూర్తిచేయించి కెఎల్ఐ ఉపకాలువలో సాగునీరు తేవడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల మేరకు గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు రైతు పంట రుణాలన్ని మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. అదే విధంగా గత పాలకుల చిత్తశుద్ధి లేమి మూలంగా పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్ల రద్దుతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేక దశాబ్ధకాలం పాటు లక్షలాదిమంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు పడిగాపులుగాయగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుల జాతర పేరుతో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి ఉద్ఘాటించారు. అదేవిధంగా పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఒక్క డబుల్‌బెడ్ రూం ఇంటికి నోచుకోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసి, ఒక్కో ఇంటికి 5లక్షల రూపాయలను విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆర్థికంగా ఉన్న తెలంగాణను గత పాలకులు అప్పుల తెలంగాణగా మార్చడంతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు కొంత ఆలస్యమవుతున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు , కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, , మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, పల్లేటి యాదయ్య, కాట్రావత్ సురేష్‌నాయక్, నేనావత్ బాలునాయక్, మసున విష్ణునేత, నేనావత్ హరిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ఏఎంసి డైరెక్టర్లు జల్ల రమేష్‌గౌడ్, పల్లె జంగయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, కొల్కులపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు జనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈసీఐ మార్గదర్శకాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్‌కుమార్ సింగ్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు డిఆర్సి సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ తో పాటు ఎన్నికల సామాగ్రి భద్రపరిచేందుకు , లెక్కింపు కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన డి ఆర్ సి ( డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కౌంటింగ్) సెంటర్, స్ట్రాంగ్‌రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీల కుడు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్‌లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఎన్నికల అధికారులు సిద్ధం చేసిన లే అవుట్ పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఈవీఎంల నిల్వ, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై డిఈఓ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో బాధ్యత గల పౌరులుగా నిలవండి

- 27న అంబర్పేటలో పోలీస్ వారి రక్తదాన శిబిరం
- సుల్తాన్ బజార్ ఏసిపి కె . మట్టయ్య




హిమాయనగర్,మేజర్ న్యూస్ : రక్తదానం చేసి ఆపన్నల ప్రాణాలను కాపాడడంలో బాధ్యత గల పౌరులుగా నిలవాలని సుల్తాన్ బజార్ ఏసిపి కె. మట్టయ్య పిలుపునిచ్చారు.పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా ఈనెల 27న (సోమవారం) రక్తదాన శిబిరాన్ని అంబర్పేట్ లోని మహారాణా ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.ఆసక్తి గల వ్యక్తులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. పౌరుల ప్రాణాలను రక్షించే ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు చూపిస్తున్న ఆదరణను నేను ఎన్నటికి మరచిపోలేను : మాగంటి సునితా గోపీనాథ్




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. మాగంటి గోపీనాథ్ అకాల మరణం అనంతరం తప్పని పరిస్థితిలో ప్రజల్లోకి వస్తున్న మా కుటుంబపై వారు చూపిస్తున్న ఆదరణను నేను, కూతుళ్ళు, కుమారుడు ఎన్నటి మరచిపోలేమని ఆయన సతీమణి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్ తన మనస్సులో ఉన్న మాటను వ్యక్త పరిచారు. ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఓల్డ్‌సుల్తాన్ నగర్, ఆనంద్‌నగర్‌కాలనీలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిలతో కలిసి మాగంటి సునిత శుక్రవారం పాదయాత్ర చేశారు. ఈ మేరకు వారు ఇంటింటికి వెళ్ళి గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అమలు పరిచిన పథకాలను వివరిస్తు ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చుతున్నార అన్న విషయాలపై ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికాంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీని అలాగే తెలంగాణ ప్రజలను పట్టించుకోని బీజేపి నాయకులను నమ్మకుండ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన మాగంటి సునిత గోపీనాథ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మెన్ తుల ఉమ, మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆయోష , కార్పొరేటర్ రాసురి సునిత, డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు శేఖర్, జావిద్, రసూల్, జయంత్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# చిప్ డిజైన్, తయారీలో అపార అవకాశాలు

## 2030 నాటి 1.15 లక్షల కొత్త ఉద్యోగాలకు అవకాశం: సంజీవ్ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :జాతీయ 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో చిప్ డిజైన్, తయారీపై గణనీయంగా దృష్టి సారించిన నేపథ్యంలో, మనదేశంలో సెమీకండక్టర్ నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని మైక్రోచిప్ ఇండియా సీనియర్ టెక్నికల్ స్టాఫ్ ఆర్. సంజీవ్ కుమార్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం 'వీఎల్ఎస్ఐ కెరీర్లు: మార్గాలు, నైపుణ్యాలు, సెమీకండక్టర్ యుగంలో అవకాశాలు' అనే అంశంపై గురువారం నైపుణ్యోపన్యాసాన్ని ఏర్పాటు చేసింది. పరిశ్రమ నిపుణుడి హోదాలో పాల్గొన్న సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, వీఎల్ఎస్ఐలో విజయవంతమైన కెరీర్ ను నిర్మించడానికి ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన అవశ్యమని చెప్పారు. ఒక అంచనా ప్రకారం, 2030 నాటికి ఈ రంగంలో 1.15 లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలున్నట్టు ఆయన వెల్లడించారు. వీఎల్ఎస్ఐ పరిశ్రమలో ఫ్రంట్-ఎండ్ డిజిటల్ డిజైన్, బ్యాక్-ఎండ్ లేదా ఫిజికల్ డిజైన్, అనలాగ్ అండ్ మిక్స్ డ్-సిగ్నల్ డిజైన్, ఆర్ఎఫ్ అండ్ వైర్ లెస్, మెమరీ అండ్ డివైజెస్, ఈడీఏ లేదా మెథడాలజీ, ఎమర్జింగ్ సిస్టమ్ అప్లికేషన్స్ వంటి కీలకమైన కెరీర్ మార్గాలను ఆయన వివరించారు. స్వీయ-అభ్యాసం, ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా అనుభవాన్ని గడించడం, ఎన్ పీ టెల్ వంటి ఆన్ లైన్ కోర్సులు, ఐ ట్రిపుల్ ఈ, ఇతర ప్రముఖ జర్నల్స్ నుంచి పరిశోధన సాహిత్యంతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సంజీవ్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ సీహెచ్.సుమంత్ కుమార్, ఎం.నరేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఈ విషయమైన శుక్రవారం మాట్లా డుతూ నిబంధన తొలగిస్తూ ఆర్డినెన్సు జారీ జేసిందని, ప్రస్తుతం అది గవర్నర్ వద్ద ఉందన్నారు.ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు పోటీ చేయొచ్చని పేర్కొన్నారు.1994 సంవత్సరంలో కుటుంబ నియంత్రణలో భాగంగా అప్పటి ప్రభుత్వం ఈ నిబంధన తెచ్చిందని గుర్తు చేశారు.నిబంధన తొలగించాలని కోరుతూ పలు వ్యాజ్యాలు కోర్టుల్లో దాఖలు అయ్యాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం చట్ట సవరణ చేసిందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ను తొలగించేందుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుని అమల్లోకి తెచ్చిందన్నారు.ఇది స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి శుభవార్త అని తెలిపారు.

# మియాపూర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ మెయిన్ రోడ్డు నుండి ప్రగతి ఎనక్లేవ్ కాలనీ వరకు తలెత్తిన భూగర్భ డ్రైనేజ్ సమస్యను జలమండలి డిజిఎం నారాయణ తో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్ లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ పనులకు చేపడతామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ పనులు,మంచినీటి లీకేజీ పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలని, సమస్యలను త్వరలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాలయ్య యాదవ్ ఇంటి శుభ కార్యంలో పాల్గొన్న కవిత





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వెంకటగిరి వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు అప్పాల బాలయ్య యాదవ్ కుమారుడు శ్రీశైలం యాదవ్ కుమార్తె సంగీత వివాహం ఈ నెల 26 న జరుగుతున్న నేపథ్యం లో కెసిఆర్ కుమార్తె జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కవిత బాలయ్య యాదవ్ ఇంటికి వచ్చి వివాహం ముందు జరిగే కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. ప్రతి ఒక్కరితో సంతోషంగా మాట్లాడి ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా బాలయ్య యాదవ్ కుమారులు రాజు యాదవ్. సురేంద్ర యాదవ్, శ్రీశైలం యాదవ్, నరేంద్ర యాదవ్, సంతోష్ యాదవ్ తదితరులతో కవిత మాట్లాడారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072